ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876688

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -8 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 3 మే 2026

# రుతుపవనాలు వస్తున్నాయ్!

## ఈసారి ముందస్తుగానే నైరుతి పలకరింపు

**న్యూఢిల్లీ మే 2( రిపబ్లిక్ న్యూస్) :** మే నెలలో దేశవ్యాప్తంగా నైరుతి ముందస్తువర్షాలు పడతాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ)అంచనా వేసింది. ఈ నెలలో సాధారణం కంటే ఎక్కువవర్షపాతం నమోదవుతుం దని ప్రకటిం చింది. ే శవ్యాప్తంగాసగటు వర్షపాతం కంటే 110 శాతం ఎక్కువ వర్షాలు కురవడం జరుగుతుందని తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో అధిక వర్షపాతం నమోదు అవుతుందని పేర్కొంది. ఇదివేడిని తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగిస్తుం ది. ఉత్తరభారతదేశం సహా దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 64.1మిల్లీ మీటర్లు ఉంటుంది. ఈ ఏడా ది దానికంటే ఎక్కువవర్షాలు ఆశించవచ్చు.

- ఈ నెల 14-16 మధ్య అండమాన్ దీవులకు
- సాధారణం కంటే ఎక్కువ వర్షాలు పడొచ్చు
- దక్షిణాది రాష్ట్రాల్లో అధికవర్షపాతం
- మే నెలలో పగలు కంటే రాత్రి వేళల్లో ఎక్కువ ఉక్కపోత
- భారత వాతావరణవిభాగం వెల్లడి
- తెలంగాణలో క్లైమాక్స్కు చేరిన ఎండలు
- పలుచోట్ల భారీ వర్షాల సూచన

2లో.



# పవన్ కళ్యాణ్ కు బాబు పరామర్శ



- హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- గత కొంతకాలంగా పవన్ కు అనారోగ్య సమస్యలు
- ఇటీవలే హైదరాబాద్‌లో శస్త్రచికిత్స
- హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన చంద్రబాబు
- శస్త్రచికిత్స నేపథ్యంలో తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచన
- తన నివాసానికి వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్

2లో.




# నేడు నీట్

**అమరావతిమే 2( రిపబ్లిక్ న్యూస్) : :** వైద్య విద్య కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్)-2026 ఆదివారం జరగనుంది. దేశవ్యాప్తంగా జరగనున్న ఈ పరీక్షకు నేషనల్ టెస్టింట్ ఏజెన్సీ(ఎన్టిఎ) ఏర్పాటు చేస్తోంది. సుమారు దేశవ్యాప్తంగా సుమారు 22.79లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు ఎన్టిఎ దేశవ్యాప్తంగా 552 పట్టణాల్లో, ఇతర దేశాల్లో 14 చోట్ల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు మిగతా 2లో...

# భద్రతా కార్డులు

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం పీఆర్సీ నివేదికకు ఆదేశం

## మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం : ఉద్యోగ సంఘాల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్‌మే 2( రిపబ్లిక్ న్యూస్) :** తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ, తెలంగాణ ఎంప్లాయిూస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించినట్టు తెలిపారు. జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులు అందజేస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకాన్ని ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేశారని తెలిపారు. మిగతా 2లో...



# వాట్సాప్ వేదికగా వైద్య సేవలు

- : ఏపీ ప్రభుత్వ సరికొత్త అడుగు
- మనమిత్ర సేవలను అందుబాటులోకి తెచ్చిన ఏపీ ప్రభుత్వం
- డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా కీలక నిర్ణయం
- వాట్సాప్ ద్వారా వైద్య సేవలను, సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం

**అమరావతిమే 2( రిపబ్లిక్ న్యూస్) :** ప్రజలకు, వైద్యులకు ఆరోగ్య సేవలను మరింత సులభతరం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా... ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏూవీజ) సేవలను 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది. ఇకపై ప్రజలు మరియు వైద్యులు తమ మొబైల్ నుంచి 9552300009 వాట్సాప్ నంబర్‌కు "హాయ్" లేదా "ఎఱ" అని మెసేజ్ పంపి..మిగతా 2లో...

# పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

## సమాజంలో కొరవడుతున్న ప్రశాంతత

## ఆధ్యాత్మిక చింతనతోనే పరిష్కారం -మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**నెల్లూరు మే 2( రిపబ్లిక్ న్యూస్) :** పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. మిగతా 2లో...

# బీమా రంగంలోకి 100 శాతం ఎఫ్‌డీఐలు

## నోటిపై చేసిన కేంద్రం

## దేశీయ సంస్థల ఉనికికి ముప్పు




# సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు...

- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో 5 రోజుల ప్రత్యేక కార్యక్రమం
- ఆధునిక బోధన పద్ధతులపై టీచర్లకు శిక్షణ
- ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితే తరగతి గది మారుతుందన్న మంత్రి లోకేష్



**అమరావతిమే 2( రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 మంది ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రత్యేక శిక్షణ కోసం సింగపూర్‌కు పంపింది. మిగతా 2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఆదివారం 3 మే 2026

# నాణ్యమైన విత్తనాలను రైతులు ఎంచుకోండి

## ఓర్వకల్లుమండల వ్యవసాయ అధికారి కే మధుమతి



**ఓర్వకల్లు ప్రతినిధి, మే02,(రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ మరియు విత్తనాల షాపులను పరిశీలించడం జరిగింది, విత్తనాలను కొనుగోలు చేసే ముందర రైతులు సర్టిఫైడ్ పొందినటువంటి కంపెనీల విత్తనాలను కొనుగోలు చేసి బిల్లులను రైతులు ఎత్తి పెట్టుకోవాలని రైతులకు సూచన చేశారు. నకిలీ విత్తనాలు గాని అనుమతి లేని కంపెనీల విత్తనాలు గాని మండలంలో ఏ షాపులో గాని రైతులకు అమ్మిన యెడల ఆ షాపులపై కఠినమైన చర్యలను తీసుకో బడును అని షాపు యజమానులకు తెలియజేయడం జరిగింది, విత్తనాల అమ్మకాల విషయములో రైతులు అడిగినటువంటి కంపెనీల విత్తనాలను మాత్రమే రైతులకు అందజేయాలని లేనియెడల ఆ షాపులను స్టాప్ సేల్ ఇచ్చి లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించడం జరిగింది. రైతులు కూడా అనుమతి లేని చోట విత్తనాలు కానీ రాడు అని తెలియజేయబడింది.మరియు మంచి పదును ఉన్నప్పుడే రైతు లు విత్తనాలు వేసుకోవలెను

# డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ ప్రియమ్ ఓర్వకల్లు మండలం పలు గ్రామాల పంచాయతీలో సందర్శించారు



**ఓర్వకల్లు ప్రతినిధి, మే 02(రిపబ్లిక్ న్యూస్)** డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ అయినటువంటి ప్రియమ్ శనివారంరోజు ఓరకల్లు మండలంలోని పూడిచెర్ల కాల్వబుగ్గ ఓర్వకల్లు సోమయాజుల పల్లె పాలకొలను మొదలైన గ్రామపంచాయతీలలో పర్యటించడం జరిగినది, పూడిచెర్ల గ్రామంలో ఫారం పాశీడు వర్కును పరిశీలించడం జరిగినది సోమయాజుల పల్లెలో సోమయాజుల పల్లె కుంట యందు పనిని పరిశీలించడం శ్రామికులందరితో మాట్లాడడం జరిగినది, పాలకొలను గ్రామపంచాయతీలో స్వీట్ ఆరెంజ్ పండ్ల తోటల పెంపకంలో సందర్శించడం జరిగినది కాల్వబుగ్గ నర్సరీ యందు మొక్కలను ఏ విధంగా పెంచవలెను అనే విషయాన్ని పరిశీలించడం జరిగినది, ఓర్వకల్లు గ్రామపంచాయతీ యందు సిసి రోడ్లను పశువుల తొట్టి చూడడం జరిగినది, పర్యటనలో పద్మావతి ఎంపీడీవో ఏ ఈ పి ఆర్ సురేంద్ర రెడ్డి ప్లాంటేషన్ మేనేజర్ నందకిషోర్ ఉపాధి హామీ సిబ్బంది మొదలైన వాళ్లంతా కూడా డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ ప్రియామ్ సందర్శనలో పాల్గొనడం జరిగినది

# మే డే లక్ష్యం కార్మికుల రాజ్యస్థాపనే

## యు.టి.యు.సి జిల్లా అధ్యక్షులు అయ్యస్వామి



**ఓర్వకల్లు ప్రతినిధి, మే012,(రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచ కార్మికులారా ఏకంకండి 12 గంటల పని విధానానికి వ్యతిరేకంగా పోరాడుదాం

కార్మికులందరికీ అంతర్జాతీయ 140 మే డే శుభాకాంక్షలు తెలియజేసిన యు.టి.యు.సి జిల్లా అధ్యక్షులు అయ్యాస్వామి. మే డే సందర్భంగా ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామంలో కేక్ కటింగ్ చేసిన యు.టి .యు.సి జిల్లా అధ్యక్షులు , ప్రగతిశీల విద్యార్థి సంఘం అధ్యక్షులు అయ్యన్న, అయ్య స్వామి లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు 12 గంటల పని దినానికి వ్యతిరేకంగ కార్మికులంతా ఐక్యతగా ముందుకు సాగాలని కార్మికులకు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక నిధిని అసంఘిటతరంగా కార్మికుల కోసం కార్మికుల సంక్షేమం కోసం మనమంతా కలిసి పనిచేయాలని కోరారు ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘం నాయకులు గంగేశ్వరయ్య, వెంకటేష్, పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు

# 73% ఉత్తీర్ణత సాధించిన పాములపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల, ఉపాధ్యాయుల విజయోత్సవ ర్యాలీ

**పాములపాడు మే-2 రిపబ్లిక్ న్యూస్**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతిలో 73% ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. అందులో 8 మంది విద్యార్థులు 500 మార్కులపైన సాదించినవారిలో కె.మనోహర్(566) మార్కులు యం.చైతన్య(555) మార్కులు, ఆర్.దేవి (536)మార్కులు, కె.శిరీష(529) మార్కులు, సి.సువర్ణ (517) మార్కులు, ఎం.మమత (507) మార్కులు, జి.అలేఖ్య(502) మార్పులు, ఎస్.ఆసియా(501)మార్కులు సాధించడం జరిగింది. ఈ సందర్భముగా పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, విద్యార్థులను అభినందించారు. అలాగే మేము ఈ విజయం సాధించడానికి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల కృషి కారణమని తెలిపారు. పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026-27వ సంవత్సరమునకు గాను అడ్మిషన్స్ జరుగుతున్నవి కావున చేర్పిస్తే స్వేచ్ఛాయుత వాతావరణంలో చదువుకునే అవకాశం ఉంటుందనీ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్ర్యమంలో పాఠశాల బృందం స్వామిశేఖర్ , శ్రీనివాసులు, రాంప్రసాద్, సుబ్బనాయక్, ఖాజా హుస్సేన్, జహీర్ బాషా, దామరేకుల రవి, ద్రాక్షాయని , మల్లిక, రంగారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా నిర్మూలనపై అవగాహన సమావేశం



**అవుకు మే 02 రిపబ్లిక్ న్యూస్**

అవుకు మండలం కొండమామనయునిపల్లి గ్రామంలో “నవోదయం 2.0” కార్యక్రమం భాగంగా అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బనగానపల్లి ఎక్సైజ్ సిఐ గారు, అవుకు ఎస్సై శ్రీ జి. అశోక్ గారు, హార్టికల్చర్ శాఖ అధికారులు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నాటుసార తయారీ, సరఫరా మరియు విక్రయాలపై పూర్తిగా నిషేధం ఉందని అధికారులు ప్రజలకు తెలియజేశారు. నాటుసార తయారీ లేదా అమ్మకం చట్ట విరుద్ధమని, దీనిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుటీర పరిశ్రమలు మరియు సోలార్ ప్లాంట్‌లలో ఉన్న ఉద్యోగ అవకాశాలను వినియోగించుకొని, ప్రత్యామ్నాయ ఉపాధి పొందాలని సూచించారు. గ్రామాన్ని నాటుసార రహితంగా మార్చేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించబడింది.

# రాష్ట్రాన్ని విద్యా రంగంలో నూతన చరిత్ర వైపు నడిపిస్తున్న మంత్రివర్యులు నారా లోకేష్



**కర్నూలు ప్రతినిధి, మే 02,(రిపబ్లిక్ న్యూస్)** మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో, ఏపీ 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మైనారిటీ విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మరియు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ

సత్కరించారు.ఏపీ 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో అల్వీన్ (స్టేట్ 2వ ర్యాంక్) 598/600, సనా ఫాతిమా 585/600, షేక్ ఫైజున్నిసా, షేక్ సానియా బేగం విద్యార్థినులను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ముఖ్యంగా, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ‘తాలిం ఏ హునర్’ పేరుతో పేద ముస్లిం విద్యార్థుల కోసం నూతన విద్యా పథకాన్ని వక్ఫ్ బోర్డు ద్వారా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద 10వ తరగతి తర్వాత పోటీ పరీక్షలు నిర్వహించి, 75%కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఇంటర్మీడియట్‌తో పాటు జేఈఈ, నీట్ కోచింగ్ అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కి అభినందనలు తెలిపారు.

ఇప్పటివరకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు మాత్రమే ప్రధాన పత్రికల పతాక శీర్షికల్లో కనిపించేవారని, కానీ విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా ఉన్నత ర్యాంకులు సాధించి పత్రికల ప్రధాన శీర్షికల్లో చోటు దక్కించుకోవడం రాష్ట్ర చరిత్రలోనే ఒక కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని విద్యా రంగంలో నూతన చరిత్ర వైపు నడిపిస్తున్న నారా లోకేష్ కృషిని ప్రశంసించారు.

# బస్తిపాడు గ్రామ పొలిమేరలో ఉన్న సమాధులపల్లెలో కోట్ల విలువైన గ్రామకంఠం భూమిని టిడిపి నాయకులు కబ్జాయత్నాన్ని అడ్డుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



**కల్లూరు ప్రతినిధి, మే02,(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా కల్లూరు మండలంబస్తిపాడు గ్రామ పొలిమేరలో ఉన్న సమాధులపల్లె గ్రామ కంఠంను సందర్శించి పరిశీలించిన కాటసాని రామభూపాల్ రెడ్డి కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.ఖాళీ భూమి కనిపిస్తే చాలు భూకబ్జాలకు పాల్పడుతున్న టిడిపి నాయకులుగ్రామ ప్రజల అవసరాల దృష్ట్యా కేటాయించిన కోట్ల రూపాయల విలువైన భూమిని కాజేయడానికి ప్రయత్నించిన టిడిపి నాయకులను అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి టిడిపి నాయకులు యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారని, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డ కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ దౌర్జన్యాలు, అక్రమ కబ్జాలను ఖచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరిక.వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే కబ్జా చేసిన భూములను ప్రజలకే తిరిగి అందిస్తామని హామీ.కబ్జాదారులకు వత్తాసు పలికే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి.ప్రజల ఆస్తులను కాపాడటం మా బాధ్యత, కబ్జాదారులపై కఠిన చర్యలు తప్పవని ఘాటైన హెచ్చరిక చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి,ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం నాయకులు బస్తిపాడు కల్లా వెంకటరమణారెడ్డి, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, పుసులూరు రామకృష్ణారెడ్డి,కేశవరెడ్డి,రెమదూరు నారాయణరెడ్డి, చిన్నటేకూరు ఈశ్వరయ్య, పెద్దటేకూరు హనుమంత రెడ్డి, ఉలిందకొండ ఏవి రమణారెడ్డి, మార్కాపురం మద్దిలేటి, చాంద్ భాషా, పందిపాడు శివ శంకర్ రెడ్డి, లక్ష్మీపురం సత్యం రెడ్డి, వైఎస్ఆర్సిపి మాజీ కార్పొరేటర్లు నారాయణరెడ్డి, దండు లక్ష్మి కాంత్ రెడ్డి, మరియు అక్కిమి హనుమంత రెడ్డి, సాయి కృష్ణ, మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొంటున్నారు

# రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి

## - ప్రమాదకర బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు, మెరుగుదల పనులు ముమ్మరం





**నంద్యాల క్రైం, మే 2, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ప్రయాణికుల భద్రతను మెరుగుపరిచేందుకు జిల్లా యంత్రాంగం కీలక చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 29 ప్రమాదకర బ్లాక్ స్పాట్‌లను గుర్తించినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నేరుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

**పర్యటన, పరిశీలన వివరాలు**

మొదటి రోజు:జాతీయ రహదారి (ఎం.హెచ్ 44) పరిధిలో ఉన్న 9 బ్లాక్ స్పాట్‌లను జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా సందర్శించి పరిశీలించడంతో పాటు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రత్యక ప్రణాళికలను రూపొందించి అమలు చెయ్యాలని సంబందిత అదికారులను ఆదేశించడం జరిగింది.

**రెండవ రోజు**

02-05-2026 న జిల్లా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో నంద్యాల పట్టణంలోని 6 ముఖ్యమైన ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్‌లను సంబంధిత అధికారులు తనిఖీ చేశారు.

**నిర్ణయించిన ప్రధాన మెరుగుదల చర్యలు**

ప్రమాదాలను తగ్గించేందుకు రానున్న రోజుల్లో ఈ క్రింది పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు. నంద్యాల చెరువుకట్ట సమీపంలో ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద రోడ్డును వెడల్పు చేయడంతో పాటు, మలుపులను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటారు. వచ్చే 30 రోజుల్లోగా స్పీడ్ బ్రేకర్లు, సరైన సైన్ బోర్డులు, కాజన్ బోర్డులు, రోడ్డు సేఫ్టీకి అవసరమైన ఇతర సూచికలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర మలుపులు మరియు జంక్షన్ల వద్ద తగినంత వెలుతురు లేకపోవడాన్ని గుర్తించి, అక్కడ కొత్తగా ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. రోడ్డు గ్రేడియంట్ సరిగా లేని జంక్షన్ల వద్ద లోపాలను సరిదిద్దడం ద్వారా రాకపోకలను సులభతరం చేయనున్నారు.

**తదుపరి కార్యాచరణ**

మిగిలిన 5 బ్లాక్ స్పాట్‌లను కూడా త్వరలోనే క్షుణ్ణంగా పరిశీలించి, రెండు రోజుల్లోగా సమగ్ర నివేదికను సిద్ధం చేయనున్నారు. ఈ నివేదికను సంబంధిత విభాగాలకు సమర్పించి, తక్షణమే పనులు ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. నంద్యాల జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి. మల్లికార్జున గుప్తా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, స్పెషల్ బ్రాంచ్, ఎ. చాన్ బాషా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పిఎస్ ఈశ్వరయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నంద్యాల తాలూకా యూపిఎస్,ఎ.వి.శ్రీధరరెడ్డి, ఈఈ, ఆర్ అండ్ బీ, నంద్యాల, శేషన్న, మున్సిపల్ కమిషనర్, నంద్యాల, విజయ భాస్కర రెడ్డి (జాతీయ రహదారి)కె. సుబ్బ రాయుడు, డిఈ, ఆర్&బి, ఎన్.సురేష్ బాబు, డీఈ, ఆర్ అండ్ బీ, ఆత్మకూర్, జగదీష్ గుప్తా, కర్నూలు, రవికాంత్, ఏఈ, ఎన్ హెచ్, కర్నూలు, వై.వెంకటేశ్వర రెడ్డి, ఏఈ, ఆర్& బి, రజియా సుల్తానా, డి.పి.టీ.ఓ ఆర్.టీ.సి, మాధవి లత, డి.ఎం ఆర్టీసీ జి.శివ శంకర్, ఏఈ, పంచాయతీరాజ్ ,కె. నాగరాజు, ఈఈ, పంచాయతీరాజ్, జి.సుబ్బయ్య, ఏఎంవిఐ మొదలగు అధికారులు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో మహిళల భద్రత మా రక్షణే పై అవగాహన





**నంద్యాల క్రైం, మే 2, (రిపబ్లిక్ న్యూస్):** మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ ప్రయోజనాలపై, బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టాలు, కొత్త చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ప్యాపిలి టౌన్‌లోని వాసవి కళ్యాణ మండపంలో శనివారం డోన్ టౌన్ ఇన్‌ఛార్జ్ సీఐ ఇంతియాజ్ భాష, ప్యాపిలి మండల తహసీల్దార్ భారతి, డోన్ రూరల్ ఎస్సై, శక్తి టీం ఇన్‌చార్జి మమత, ప్యాపిలి ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి కళ్యాణ మండపం మహిళా కమిటీ సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సంఘ సభ్యులు, గ్రామ మహిళలు కలిపి సుమారు 200 మంది పాల్గొన్నారు. మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిరోధం, ఫోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ నేరాలు వంటి విషయాలను వివరించారు. అదేవిధంగా ‘ క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్’ వంటి శక్తి యాప్‌ల వినియోగంపై కూడా సమాచారం అందించారు. మహిళలు ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, చట్టం వారి పక్షాన ఉందని పోలీసులు స్పష్టం చేశారు. కుటుంబాలు కూడా బాలికల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# నాటు సారాయి పై పాణ్యం చెంచు కాలనీలో అవగాహన సదస్సు



**పాణ్యం, మే 2, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం వారు నాటు సారా నిర్మూలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాటు సారా నిర్మూలన మీద ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నవోదయం 2.0 కి సంబంధించి నాటు సారాయి పై పాణ్యం చెంచు కాలనీలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా గ్రామస్థులతో సాన్నిహిత్యం పెంపొందించడం, ముఖ్యమైన సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం, అదేవిధంగా ఈ క్రింద తెపిన అంశాలమీద అవగాహన కల్పిచడమైంది. నాటు సారాయి తయారీ, వినియోగం, సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, మద్యం విరమణ వైపు ప్రజలను ప్రోత్సహించడం, బాలల సంక్షేమం, రక్షణ, బాల కార్మికత్వం, బాల్య వివాహాలను నివారించడం, అలాగే మంచి స్పర్శ చెడు స్పర్శ గురించి పిల్లలకు అవగాహన కల్పించడం.

**యువత అభివృద్ధి**

యువతను శక్తివంతం చేయడానికి వివిధ కార్యక్రమాలు, వేసవి శిక్షణలు ఉద్యోగ మేళాల్లో పాల్గొనడం ద్వారా అవకాశాలు కల్పించడం. అదే విధంగా సైబర్ క్రైమ్ మీద, రోడ్ భద్రతా నియమాల, మత్తు పదార్థాల మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది.

ఈ కార్యక్రమానికి పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి మరియు ఎస్ ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ సిఐ కృష్ణ మూర్తి, ఎస్ఐ శివ ప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ మధు, స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అశోక్ కుమార్లు హాజరు అయ్యారు.

# ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా నేర నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**అనుమానితులు, నేర చరిత్ర గలవారు,రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**నంద్యాల క్రైం, మే 2 , (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా నేర నియంతరణ,శాంతిభద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల నియంతరణ లక్ష్యంగా, ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు ఆపరేషన్ వజ్రపహార లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో పోలీస్ అధికారులు ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది.

**ఆపరేషన్ వజ్రపహార్ నిర్వహించిన ప్రదేశాలు**

ఆత్మకూర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏకలవ్య నగర్, లక్ష్మీ నగర్ ,పద్మావతి నగర్, వెంగల్రెడ్డి నగర్, నల్లకాలువ గ్రామం వదలకు ప్రదేశాలు, డోన్ సబ్ డివిజన్ అవుకు పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాపురం గ్రామం, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిలకుంట్ల గ్రామం, మొదలగు ప్రాంతాలలో ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని పలు మోటార్ సైకిల్ లకు జరిమాన విధించడంతోపాటు అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా కొరకు, ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం, ప్రతి చోట పోలీసుల నిఘా ఉంటుందని సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని, నిషేధిత వస్తువుల రవాణా మాదకద్రవ్యాల నియంత్రణ లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతో పాటు పోలీసు వారి తక్షణ సహాయం కొరకు 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి పోలీసు సహాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది.





# పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వద్దు కమిషనర్ గట్టి ఆదేశాలు

**ఉదయం 5:30కే పనుల ప్రారంభం ‹సిబ్బందికి 8 గంటల విధులు తప్పనిసరి ‹ దుకాణాల వద్ద డస్ట్బిన్ ఏర్పాటు చేయాలి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 2)**

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. శనివారం 16వ శానిటేషన్ డివిజన్ పరిధిలోని స్టాంటన్పురం ప్రాంతంలో ఆకస్మికంగా మస్టర్ తనిఖీ నిర్వహించి సిబ్బంది పనితీరును పరిశీలించారు.నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, గణేష్ నగర్, లక్ష్మీపురం ప్రాంతాల్లో శుభ్రత పరిస్థితులను పరిశీలించిన ఆయన, కొంతమంది శానిటేషన్ సిబ్బంది సమయానికి విధులకు హాజరుకాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం నగరపాలక కార్యాలయంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించిన కమిషనర్, పారిశుద్ధ్య పనులు ప్రతిరోజూ ఉదయం 5:30 గంటలకు ప్రారంభం కావాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పని వేళల్లో మార్పులు చేసినప్పటికీ, ప్రతి సిబ్బంది రోజుకు 8 గంటలు విధులు నిర్వర్తించాల్సిందేనని తెలిపారు.టీ, టిఫిన్ సెంటర్లు సహా అన్ని వాణిజ్య దుకాణాల వద్ద తప్పనిసరిగా డస్ట్బిన్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. చెత్త నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దుకాణ యజమానులకు సూచనలు జారీ చేశారు.పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచేందుకు ప్రతి వార్డుకు ఒక వాహనం కేటాయించినట్లు పేర్కొన్న కమిషనర్, త్వరలో మరిన్ని 10 ట్రాలీలు కొనుగోలు చేసి మార్కెట్ యార్డులు, పూల బజార్ వంటి ప్రాంతాల్లో వినియోగించనున్నట్లు వెల్లడించారు.నగరాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు రవి, హుస్సేన్, ఎంజల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్తి పెంపే లక్ష్యం.. 52 వార్డులకు నోడల్ అధికారులు

**వార్డుల అభివృద్ధిలో కీలక బాధ్యతలు ‹ సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 2)**

రాష్ట్ర ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడం ప్రధాన లక్ష్యంగా పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నూతనంగా నియమితులైన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని 52 వార్డులకు నియమితులైన నోడల్ అధికారులు ఆయా ప్రాంతాల అభివృద్ధికి కీలకంగా మారాలని సూచించారు. స్వర్ణ వార్డు కార్యాలయాల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ప్రతి నోడల్ అధికారి తమ వార్డుల్లో పర్యటిస్తూ వీధి దీపాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం, సంతృప్తి స్థాయి పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, మేనేజర్ జునైద్ తదితరులు పాల్గొన్నారు.



# పసుపుల గ్రామంలో ప్రతిభకు పటాభిషేకం

**10వ తరగతి టాపర్లను ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సన్మానం - ప్రభుత్వ పాఠశాలల విజయంపై ప్రశంసలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 2)**పసుపుల గ్రామ పంచాయతీలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, వారి కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం వారి కఠిన శ్రమకు నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని వారికి సూచించారు.10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ప్రధాన దినపత్రికల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విజయాలను ప్రముఖంగా ప్రచురించడం అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, గతంలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల విజయాలకే ప్రాధాన్యం ఉండేదని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు రావడం ఆనందంగా ఉందన్నారు.విద్యాశాఖ తీసుకుంటున్న చర్యల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పసుపుల మరియు సూది రెడ్డి పల్లెకు చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభతో గుర్తింపు పొందారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.

# ఉపాధి కూలీలకు ఊరట..

**పెండింగ్ బకాయిలు విడుదల: ఎంపీడీవో జ్యోతి**



**దేవనకొండ, మే 2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

దేవనకొండ మండలంలో ఉపాధి కూలీలకు భారీఊరట లభించింది.కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది.ఈ విషయాన్ని ఎంపీడీవో జ్యోతి వెల్లడించారు.ఫిబ్రవరి 23 వరకు ఉన్న బకాయిలు క్లియర్ చేసినట్లు తెలిపారు.సంబంధిత కూలీల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు పేర్కొన్నారు.వేతనాల కోసం ఎదురుచూస్తున్న కూలీలకు ఇది ఉపశమనాన్ని కలిగించింది.పలు గ్రామాల్లో కూలీలు వేతనాలఆలస్యంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఈ నిర్ణయం వారి ఆర్థిక భారాన్ని తగ్గించనుంది.కుటుంబాలపై ఉన్న ఒత్తిడి కొంతవరకు తగ్గే అవకాశముంది.ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న కార్మికులకు ఇది లాభదాయకంగా మారింది.వేతనాల ఆలస్యం వల్ల ఎదురైన సమస్యలు పరిష్కార దశకు చేరుకున్నాయి.ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ,ఇకపై వేతనాల చెల్లింపుల్లోఆలస్యం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రభుత్వం కూలీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.పనిచేసిన ప్రతి ఒక్కరికీ సమయానికి చెల్లింపులు అందేలా చూస్తామని చెప్పారు.బ్యాంకు ఖాతాల్లో డబ్బులు త్వరలో జమ అవుతాయని తెలిపారు.కూలీలు తమ ఖాతాలను పరిశీలించుకోవాలని సూచించారు.ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.చెల్లింపులు రావడంతో జీవనోపాధికి ఊతం లభించనుంది.ప్రభుత్వ చర్యలకు కూలీలు కృతజ్ఞతలు తెలిపారు.

మరింత వేగంగా వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు. ఇకపై ఉపాధి పనులుమరింత ఉత్సాహంగా సాగనున్నాయి.మండలంలో ఉపాధి కార్యక్రమాలకు ఇది ప్రోత్సాహాన్ని కలిగించనుంది.ద

# కర్నూలులో ఐడి కార్డ్స్ వెరిఫికేషన్ వేగవంతం చేయాలి

**వార్డు పరిశీలకులతో చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి సమావేశం - సమస్యలు వినిపించి మార్గదర్శనం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 2)**

కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కర్నూలు టౌన్లోని ఎస్వీ కాంప్లెక్స్లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి నగరంలోని వార్డు పరిశీలకులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడి కార్డ్స్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమం అమలులో ఎదురయ్యే సమస్యలు, సందేహాలను పరిశీలకుల నుండి తెలుసుకుని వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచించారు.పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఐడి కార్డ్స్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, వార్డు పరిశీలకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అందోల్ లో రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం.

**-అంగరంగ వైభవంగా జరగబోతున్న రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు.**






**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి మే 2( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలో శ్రీ బూనీల సమేత రంగనాథ స్వామి దేవాలయ వార్షికోత్సవాలు రత్తతోత్సవం మరియు విమన శ్రీ రంగనాథ స్వామి వారి ప్రతిష్టాపన ఆహ్వానం కార్యక్రమం తేదీ 3 ఆదివారం నుంచి ప్రారంభమై తేదీ 9-5 -2026 తో ముగుస్తుంది ఈ యొక్క రంగనాథ స్వామి దేవాలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ఆందోళ జోగిపేట కాకుండా చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి అతిపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జరుగుతున్నటువంటి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దేవాలయ బృందం విజ్ఞప్తి చేశారు.

## పనిమనిషి దొంగతనం బహిర్గతం

**15 తులాల బంగారం, 30 తులాల వెండి స్వాధీనం**

**కర్నూలు నాలుగో పట్టణ పోలీసుల చురుకుదనం**

**నిందితురాలు అరెస్ట్, ఆభరణాల రికవరీ**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 2)**
కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న గృహ దొంగతనం కేసును పోలీసులు చాకచక్యంగా చేధించారు. సూర్య దేవాలయం సమీపంలోని వివేక్ నగర్‌లో నివసిస్తున్న కృష్ణమూర్తి నాగేంద్ర ఇంటిలో ఏప్రిల్ 21 నుండి 27 మధ్యకాలంలో సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు గల్లంతయ్యాయి. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న వెంటనే సీఐ విక్రమ్ సింహ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇంటికి తరచూ వచ్చే వ్యక్తులపై అనుమానం వ్యక్తం కావడంతో అనుమానితులను విచారించారు. దర్యాప్తులో భాగంగా గత మూడు నెలలుగా ఇంటిపని చేస్తున్న పనిమనిషి పర్వీన్ ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ రోజు ఆమెను అరెస్ట్ చేసి విచారించగా, ఆమె ఇంటిలో దాచిపెట్టిన 15 తులాల బంగారు ఆభరణాలు మరియు 30 తులాల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు విచారణలో చురుకుగా పనిచేసి రికవరీ సాధించడంలో కీలక పాత్ర పోషించిన పీసీలు మురళి, సుబ్బారాయుడు, హెడ్ కానిస్టేబుల్ జీనస్, ఎస్సైలు గోపినాథ్, చంద్రశేఖర్‌లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అభినందించారు.

## విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమం




**అనంతపురం / పెద్దపప్పూరు, మే02,(రిపబ్లిక్ న్యూస్ ):**
పెద్దపప్పూరు శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన "సమ్మర్ ఓరియంటేషన్" కార్యక్రమం విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహనను పెంపొందించారు. కార్యక్రమంలో భాగంగా యోగ, ధ్యానం పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, శారీరకమానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యశాఖ సిబ్బంది, యోగా ట్రైనర్ ఎస్. కొండప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యోగాసనాలు, శ్వాసాభ్యాసాలను చేయించారు. ఆధునిక సాంకేతిక పరికరాల అధిక వినియోగంతో విద్యార్థుల్లో పెరుగుతున్న ఒత్తిడి, శారీరక అలసత్వం వంటి సమస్యలను అధిగమించేందుకు యోగ ఎంతో ఉపయోగకరమని సూచించారు. ప్రతిరోజూ యోగ, వ్యాయామం, నడక, సమతుల ఆహారం, పరిశుభ్రత, సమయపాలన పాటిస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. అలాగే ధ్యానం ద్వారా కోప నియంత్రణ, ఒత్తిడి నిర్వహణ సాధ్యమవుతుందని, సానుకూల ఆలోచన విధానం అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ యోగ ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని, ఇది విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ద

## మున్సిపాలిటీల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఎరుకల యువసైన్యం పోలా వీరాంజనేయులు**

**అనంతపురం ప్రతినిధి, మే 02,( రిపబ్లిక్ న్యూస్ ):**
జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో అవుట్‌సోర్సింగ్ నియామకాల్లో షెడ్యూల్డ్ తెగలకు కేటాయించిన 6 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎరుకల యువసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు పోలా వీరాంజనేయులు రాష్ట్ర ఎస్టీ కమిషన్‌ను కోరారు. ఈ మేరకు కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం, గుత్తి, గుంతకల్, తాడిపత్రి, రాయదుర్గం మున్సిపాలిటీల్లో మెడికల్, ఇంజనీరింగ్ విభాగాల్లో అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీలో రిజర్వేషన్ నిబంధనలు పాటించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్టీలకు కల్పించాల్సిన 6 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వల్ల అర్హులైన గిరిజన యువత ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే రిజర్వేషన్ నిబంధనల మేరకు ఎస్టీ అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై స్పందించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ తక్షణ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్‌లకు సూచనలు ఇస్తూ
ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేసి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిమ్మసర్తి నాగేశ్వరరావు, ఎరుకల యువసైన్యం ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్




**గుత్తి మే 02 : (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి పట్టణానికి చెందిన టీచర్ రాజేశ్వరి అనంతపురం నుండి గుత్తి కి రావడానికి అనంతపురం బస్టాండ్ లో బస్సు సీటు కోసం బ్యాగు వేశారు అంతలోనే బస్సు వెళ్ళిపోయింది. డోన్ ఆర్టీసీ డిపో కి చెందిన కండక్టర్ రమణారెడ్డి డ్రైవర్ ఏవి రెడ్డి మానవత్వం చాటుకుని బస్సు బ్యాగులో పదివేల రూపాయలు ఒక సెల్ ఫోన్ ఉన్నదని బాధితురాలి వివరాలు తెలుసుకొని గుత్తి బస్టాండులో ఆర్టీసీ సూపర్డెంట్ విశ్వనాథ్ రెడ్డి కండక్టర్ రమణారెడ్డి డ్రైవర్ ఏవి రెడ్డి చేతులు మీదుగా బాధితురాలికి అందజేశారు. పలువురు కండక్టర్ డ్రైవర్ ని అభినందించారు.

# కప్పట్రాళ్లలో మెగా కార్డన్ సెర్చ్

**డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం: సీఐ వేణుగోపాల్**





**దేవనకొండ, మే 2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో పోలీసులు మెగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. శనివారం సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. గ్రామంలో అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలనే ప్రధాన లక్ష్యమని సీఐ పేర్కొన్నారు.
గ్రామాల్లో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల భద్రత కోసం ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. సరైన పత్రాలు లేని 10వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకున్నారు. ఒక బైండ్ ఓవర్ కేసును నమోదు చేశారు.
రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్ ఉన్న వ్యక్తులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని వారికి సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ సూచనలు ఇచ్చారు. ఎటువంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.
పోలీసులకు సహకరించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. డ్రగ్స్ వ్యాపారంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత తప్పుదోవ పట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీసుల చర్యలను గ్రామ ప్రజలు అభినందించారు. ఇలాంటి తనిఖీలు తరచుగా నిర్వహించాలని కోరారు.
శాంతి భద్రతల కోసం పోలీసులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. గ్రామంలోని కీలక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మొత్తంగా ఈ కార్డన్ సెర్చ్ విజయవంతంగా ముగిసిందని సీఐ వేణుగోపాల్ తెలిపారు .

## కర్నూలులో "ఆపరేషన్ వజ్రప్రహార్" మెగా సోదాలు

**డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం - 10 వాహనాలు స్వాధీనం, రౌడీ షీటర్ల విచారణ**













**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 2)**
కర్నూలు జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద శనివారం నగరంలో మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఈగల్ ఐజీ ఏకే రవి కృష్ణ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో ఈ సోదాలు చేపట్టారు.
కర్నూలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జోహరాపురం, ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. గతంలో గంజాయి, ఇతర నేరాలకు పాల్పడిన నిందితుల ఇళ్లు, అద్దె గృహాలు, ఖాళీ భవనాల్లో క్షుణ్ణంగా సోదాలు చేపట్టారు.
ఈ తనిఖీల్లో 10 మంది రౌడీ షీటర్లను, ఇద్దరు సస్పెక్ట్ షీటర్లను విచారించగా, సరైన పత్రాలు లేని 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.
ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, కుటుంబ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పోలీసులు హెచ్చరించారు.
ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు.
ఇలాంటి సోదాలు నిరంతరం కొనసాగుతాయని, "ఆపరేషన్ వజ్రప్రహార్" ద్వారా జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు.
ఈ ఆపరేషన్‌లో ఇన్‌చార్జ్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, వన్‌టౌన్ సీఐ మారుతీ శంకర్, త్రీటౌన్ సీఐ శేషయ్య, ఫోర్త్‌టౌన్ సీఐ విక్రమ్ సింహా, ఎస్ఐలు, ఈగల్ టీమ్ సభ్యులు, సుమారు 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జలధార-జలహారతి పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ ఆదేశం

**మిగిలిన జలధార పనులు రెండురోజుల్లో పూర్తి చేయాలి**

**అధికారులందరూ వివరాలు వెంటనే అప్‌లోడ్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, మే 02 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో అమలవుతున్న 'జలధార – జలహారతి' కార్యక్రమ పనులను వేగవంతం చేస్తూ, ప్రతీ పనిని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా, జలవనరుల శాఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార – జలహారతి కార్యక్రమం కింద మంజూరైన 1920 పనులలో ఇంకా వెయ్యి పనులు గ్రౌండ్ కావాల్సి ఉందని... వీటన్నింటినీ రెండు రోజుల్లో వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎంపీడీవోలు తప్పనిసరిగా వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. యాప్‌లో ఉన్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. ఈ నెల 7, 8 తేదీలలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉన్నందున, ఆలోపే ఈ వివరాలన్నీ యాప్‌లో ప్రతిబింబించాలన్నారు. వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్లకు సంబంధించి గ్రామస్థాయి ప్రణాళికలు ప్రస్తుతం 76% పూర్తయ్యాయని, మిగిలిన 24% పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణాలకు సంబంధించిన పనులు 86% పూర్తయ్యాయని, మిగిలిన 14% పనులను ఆదివారం లోపు పూర్తి చేయాలన్నారు సంబంధిత పనుల పురోగతిపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. కొత్తపల్లె,ఆత్మకూరు మండలాల్లో జి ఎస్ డబ్ల్యు ఎస్ యూనిఫైడ్ సర్వే నెమ్మదిగా సాగుతోందని ఆదివారం లోగా రేపటికల్లా మెరుగుపడకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ ఆదేశించారు.

## వాణిజ్య గ్యాస్ ధరల పెంపుపై ప్రధాని మోదీపై షర్మిల ఫైర్

**ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి: షర్మిల**

**ఎన్నికల తర్వాత ప్రజలపై భారం మోపడం మోదీకి అలవాటు -ఒకేసారి రూ. 993 పెంచి సామాన్యుల నడ్డి విరిచారని ఆరోపణ**

**పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**



**మే 2( రిపబ్లిక్ న్యూస్) :**
వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓట్ల కోసం వేషాలు కట్టి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై 'బండ బాదుడు' మోపడం మోదీకి అలవాటుగా మారిందని ఆమె ఘాటుగా విమర్శించారు.
ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత కేంద్రం ఇచ్చిన అతిపెద్ద గిఫ్ట్ ఈ ధరల పెంపేనని షర్మిల ఎద్దేవా చేశారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై ఒకేసారి రూ. 993, 5 కిలోల సిలిండర్‌పై రూ. 549 పెంచిన ఘనత మోదీకే దక్కుతుందని ఆమె అన్నారు. కేవలం ఆరు నెలల్లోనే రూ. 1,513 పెంచడం దేశ చరిత్రలోనే ఇది తొలిసారి అని, ఈ ఏడాదిలోనే ధర 80 శాతం పెరిగిందని ఆరోపించారు. ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.
ఈ ధరల పెంపు సామాన్యులకు వాతలు పెట్టడమేనని, బయట తినేవారిపై పెనుభారంగా మారుతుందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. టీ స్టాల్స్, చిన్న హోటళ్లు నడుపుకునే వ్యాపారుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చారని, విద్యార్థులు, వలస కార్మికుల నడ్డి విరిచారని విమర్శించారు. చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు లాభాలు ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ధరలు పెరిగాయని ప్రజలపై భారం వేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పెంచిన ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు షర్మిల స్పష్టం చేశారు.

# రూ.3 కోట్లతో బీటీ రోడ్లు ప్రారంభం

## ప్రారంభించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**శ్రీ సత్య సాయి(పరిగి)సంక్షేమం,మే 02,(రిపబ్లిక్ న్యూస్):**
సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి చేయడం ద్వారానే రాష్ట్రం సమగ్రంగా ఎదుగుతుందని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు.పరిగి మండలంలోని బీజీగాని పల్లి గ్రామంలో రూ.1.9 కోటి, పరిగి హైవే నుంచి తిరుమల దేవరపల్లి గ్రామానికి రూ.1 కోటి, ఫ్రైడేటి రోడ్ నుండి విట్టపల్లి గ్రామంలో రూ.26లక్షలతో నిర్మించిన బీటీ రోడ్లను శనివారం మంత్రి సవిత ప్రారంభించారు. . ఈ రహదారుల నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభమవుతుందని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు. దశాబ్దాలుగా సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు రహదారి నిర్మాణంతో తమ సమస్యలు తీరాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలో గ్రామాన్ని సందర్శించినప్పుడు ప్రజలు రహదారి సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తక్షణమే పనులు ప్రారంభించి, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామని, ఇచ్చిన మాట ప్రకారం రహదారులు పూర్తి చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.పరిగి మండల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు, పరిగి మండలంలో రూ.3 కోట్లతో బీసీ హాస్టల్ నిర్మాణం జరుగుతోందని, త్వరలో మరో రూ.3 కోట్ల నిధులతో ఎస్సీ హాస్టల్



పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

### గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

విద్యార్థులకు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడతామని చెప్పారు.అదేవిధంగా ఊటుకూరు గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) భవనం నిర్మాణం జరుగుతోందని, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు.జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. కియా వంటి ప్రముఖ కంపెనీల రాకతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని, యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగేలా మరిన్ని పరిశ్రమలను తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు

రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసినా కూడా వైసిపి నాయకులు కావాలని విమర్శలు చేయడం దురదృష్టకరమని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని, అయితే కళ్ళుండి చూడలేని కబోదుల్లా వైసిపి నాయకులు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలు నిజానిజాలను గుర్తించి అభివృద్ధికి అండగా నిలుస్తారని మంత్రి సవిత విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యల నిరోధం సామాజిక బాధ్యత

### ఆడబిడ్డల హత్యలు అరికట్టాలి

### జిల్లా మాస్ మీడియా అధికారి నాగరాజు

**రిపబ్లిక్ క్రైమ్, మే 02,తాడిపత్రి / అనంతపురం**
కడుపులోనే ఆడబిడ్డలను అబార్షన్ రూపంలో హత్య చేయడం అత్యంత దారుణమని, ఇలాంటి అమానుష ఘటనలను అరికట్టడం సమాజం మొత్తం బాధ్యత అని జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు పేర్కొన్నారు. శనివారం తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

సచివాలయాల్లో పనిచేస్తున్న ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రెటరీలకు గర్భస్థ శిశుల లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పీసీపీఎన్డీటీ)పై అవగాహన కల్పించారు. లింగ వివక్ష కారణంగా ఆడబిడ్డలను గర్భంలోనే నాశనం చేయడం చట్ట విరుద్ధమని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, ప్రోత్సహించినా ఐదేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుందని



స్పష్టం చేశారు. మహిళా పోలీసులు అనుమానాస్పదంగా పనిచేస్తున్న స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టి సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఆడకూతురును ఆదరించడం, రక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని చెప్పారు. సమాన అవకాశాలు కల్పించడంలో అధికారులు, సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని కోరారు.పీసీపీఎన్డీటీ చట్టం అమలులో సచివాలయ మహిళా సిబ్బంది కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ




డెమో లక్ష్మీనారాయణ, వైద్యాధికారులు సుమన్, సయ్యద్, డిప్యూటీ హెచ్ఈఓ వేణుగోపాల్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# బతుమ్మకుంట ముమ్మాటికీ చెరువే

### అక్కడ చెరవు పదెకరాల్లో ఉన్నట్లు నాసా చిత్రాలు ఉన్నాయి -ఎడ్ల సుధాకర్ హైకోర్టుకు వెళ్లడంపై హైడ్రా కమిషనర్ వివరణ

**హైదరాబాద్,మే 2( రిపబ్లిక్ న్యూస్) :**హైదరాబాద్ బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన క్రమంలో అందుకు ఆధారాలు లేవని, అయినా చెరువును ఆక్రమించి వ్యవసయాం చేయడం కూడా నేమేనని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ



బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫొటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహనీలలో 563/-1తో బతుకమ్మ కుంట ఉందన్నారు. సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముష్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. సీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపైనా డ్రైవ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకూ హైడ్రా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందన్నారు. ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ.80 వేల కోట్ల వరకు ఉంటుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పరిధిలో 90 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటివరకు నమోదయ్యాయని వెల్లడించారు. ఫాతిమా కాలేజ్ విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టీఎల్ డిమార్కింగ్ చేయాలని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

## ఓట్ల లెక్కంపులో ఇసి మరో కీలక నిర్ణయం అదనపు పరిశీలకులను నియిమస్తూ ఆదేశాలు

**కోల్‌కతా,మే 2( రిపబ్లిక్ న్యూస్) ::** ఓట్ల లెక్కింపు తేదీ సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల సంఘం అదనపు పరిశీలకులను మోహరించింది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న నియోజకవర్గాల్లో మొత్తం 165 మంది ఎన్నికల, 77 మంది పోలీసులను పరిశీలకులుగా నియమించింది. ఓట్ల లెక్కింపు పక్రియ సురక్షితంగా, పారదర్శకంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల ఏర్పాట్లను పోలీసు పరిశీలకులు పర్యవేక్షిస్తారని తెలిపింది. ఈసీఐనెట్ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు పేర్కొంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికి 86 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. మరోవైపు ఓట్ల లెక్కింపు తర్వాత తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇదే జిల్లాలోని ఫల్తాలో వందలాది మంది నిరసన చేపట్టారు. ఈ ప్రాంతంలోని టీఎంసీ కార్యకర్తల నుంచి తమకు ప్రాణ హాని ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తమపై దాడులు చేస్తామని వారు బెదిరించారని ఆరోపించారు. సీఆర్పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఆ ప్రాంతాన్ని సందర్శించి.. భద్రతకు భరోసా ఇచ్చారు. స్థానిక తృణమూల్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ ఈ ఆరోపణలను ఖండించారు. ఇదంతా భాజపా పనేనని ఆరోపించారు.

## రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు





**చౌడేపల్లి ప్రతినిధి మే 02 రిపబ్లిక్ న్యూస్ :** రాష్ట్రంలోనే సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై శనివారం సత్య ప్రమాణాల జోరు కొనసాగింది రాష్ట్రం తో పాటు ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో కక్షిదారులు ఆలయానికి చేరుకున్నారు ముఖ్యంగా మదనపల్లి పుంగనూరు మామిడి కర్ణాటక తమిళనాడు నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు అనుమానితులు స్వామివారికి పూజలు చేశారు పలువురు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పలు రకాల పూజలు నిర్వహించారు. టిటిడి ఆధ్వర్యంలో భక్తులకు సేవలు అందించారు.

## వేణుగోపాల స్వామికి పంచలోహ దీపాలు విరాళం





**చౌడేపల్లి ప్రతినిధి మే 02 రిపబ్లిక్ న్యూస్** స్థానిక రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి దాత జంట పంచ లోహ దీపాలను విరాళంగా అందించారు చౌడేపల్లి మోటార్ వీధికి చెందిన శ్రీనివాసులు రూ 50 వేలు విలువచేసే జంట పంచలోహ దీపాలను ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులకు అందించారు ఈ మేరకు ఆలయంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెల్లారి జీవన్ ప్రకాష్ కడియాల రాజన్న గణేష్ రంగబాబు రమేష్ రాజన్న కడియాల మహేష్ బాబు కృష్ణమూర్తి దాత శ్రీనివాసులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలకు పర్మిట్ లు తప్పనిసరి : మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుప్రియ




**చౌడేపల్లి ప్రతినిధి మే 02 రిపబ్లిక్ న్యూస్**
ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోకి వచ్చే వాహనాలకు పర్మిట్లు తప్పనిసరిగా ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుప్రియ అన్నారు ఈ మేరకు పుంగనూరు చౌడేపల్లి తదితర ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహన తనిఖీలు చేశారు చౌడేపల్లి అనంతరాయన చెరువు వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన పర్మిట్ లేని వాహనానికి జరిమానా విధించారు అంతర రాష్ట్రంలో తిరిగే లారీలు బస్సులు ఈచర్లు వంటివి తప్పనిసరిగా పర్మిట్లు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా బోయకొండకు వచ్చే వాహనాలు సైతం పరిమితులు లేకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

## కాటసాని రామభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు





**కల్లూరు ప్రతినిధి, మే02 (రిపబ్లిక్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలలో పాణ్యం నియోజకవర్గ ఎంప్లాయిస్ మరియు పెన్షనర్స్ విభాగం అధ్యక్షులుగా గోకులపాడు గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి నియమితులైన సందర్భంగా, ఆయన కాటసాని రామభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి ని మరియు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.తమపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోకులపాడు గ్రామ నాయకులు హనుమంత రెడ్డి ,మహేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి , యం.రవీంద్రనాథ్ రెడ్డి, యం.పురుషోత్తం రెడ్డి , ఓ. పురుషోత్తం రెడ్డి, కె.సదా శివా రెడ్డి ,పెద్ద చాంద్ బాషా, భాకర్ సాహెబ్ ,వి.ఓంకారం, అక్బర్ బాషా ,మాదన్న ,మహబూబ్ బాషా మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వాల్లో లోపించిన ఆర్థిక క్రమశిక్షణ !

**మే 2( రిపబ్లిక్ న్యూస్) :**
తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఉద్యోగుల బకాయిలను చెల్లించలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఎపిలో కిందామీదా పడి కేంద్రం నుంచి కొన్ని గ్రాంటలు తెచ్చుకుని సర్దుకుంటున్నారు. ఎన్‌డిఎలో చంద్రబాబు కీలకం కావడంతో ఇప్పుడు కేంద్రం ఆయన పాదాక్రాంతం అవుతోంది. చంద్రబాబును కేంద్రమంత్రులు పొగిడేస్తున్నారు. పథకాలకు సంబంధించి నిధులను ఆగమేఘాల మీద విడుదల చేస్తున్నారు. అయినా ఆర్థిక క్రమశిక్షణ ఇరు రాష్ట్రాల్లో కనిపించడం లేదు. తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క లెక్కలు సరిగా వేయడం లేదు. దుబారా ఖర్చులకు విదల్చడం తప్ప, అసలు వ్యవహారాల్లో పెద్దగా పట్టించుకోవడం లేదు. పెన్షనర్లు, ఉద్యోగులకే 8వేల కోట్ల బకాయలు ఉన్నాయంటే ఎంత దౌర్భాగ్యంగా ప్రభుత్వం నడుస్తుందో చెప్పవచ్చు. ఈ మధ్యే వేయికోట్లు విడుదల చేశారు. ఇకనుంచి నెలనెలా వేయికోట్లు విడుదల చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఉద్యోగులకు వారికి చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించకుండా పోవడం దారుణం. అది గత కెసిఆర్ ప్రభుత్వమైనా, ఇప్పుడున్న రేవంత్ ప్రభుత్వమైనా వైఫల్యంగానే చూడాలి. జీతాలు 1వ తారీఖున వేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం మరింత అసమర్థతగా చూడాలి. దుబారా ఖర్చులు, దుబారా పథకాలు, హెలికాప్టర్ తిరుగుళ్లు మాత్రం ఆగడం లేదు. అందుకే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా నాన్చివేత ధోరణి కొనసాగించింది.




ఆర్థికంగా భారం పడని సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి పేరుకుపోతోంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమై ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సి ఉండగా వారూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం లోపించడంవల్ల ఇలా జరుగుతోందని అనుకోవాలి. అధికార యంత్రాంగంలో బాధ్యతా రాహిత్యం వారసత్వంగా కొనసాగుతోంది. ఇకపోతే ఉద్యోగులు కూడా లంచాలకు మరిగారు. చిన్నపనికి కూడా లంచం లేనిదే ఫైలు ముట్టడం లేదు. అంతెందుకు పంచాయితీల్లో వేయి తడపనిదే మాట్లాడడం లేదంటే అవినీతి ఎంతగా పెరిగిందో చూడవచ్చు. జిల్లాలు పెరిగితే కలెక్టర్లకు పనులు సులువువుతాయని అనుకున్నారు. కానీ అసలు కలెక్టర్లు తమ క్షేత్ర పరిధిలో పర్యవేక్షించడం మానేశారు. గ్రామస్థాయిలో ఉద్యోగులపై అజమాయిషీ కనిపించడం లేదు. ఫలితంగా సమస్యలు పేరుకుపోవడమే కాకుండా కొత్త సమస్యలు తరుముకు వస్తున్నాయి. దీనికితోడు మంత్రుల్లో కూడా బాధ్యత కనిపించడం లేదు. ఎవరు కూడా సమస్యను పరిష్కరించాలన్న చొరవ చూపడం లేదు. ఆర్థికమంత్రి భట్టి చొరవ చూపి ఉంటే ఉద్యోగుల బకాయిలు ఇలా పేరుకు పోయేవి కావు. ఎంతసేపు ఆరు గ్యారెంటీలను అమలు చేశాం..మాది ప్రజాప్రభుత్వం అంటూ పోజులు ఇవ్వడం తప్ప ఏమీ చేయడం లేదు. అంతెందుకు జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకూడా రెండున్నరేళ్లు అయినా సక్రమంగా పరిష్కరించలేకపోయరు. అసమర్థ మంత్రులు, అధికారుల వల్లనే పరిస్థితి మరింత అయోమయంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కొండల్లా పేరుకుపోతున్నా, రెండున్నరేళ్లుగా డిప్యూటి సిఎం భట్టి నోరు మెదపలేదు. ఆర్థికశాఖ చూస్తున్న ఆయన దీనిపై దృష్టి పెట్టలేదు. బకాయిలు అందక పలువురు పెన్షనర్లు న్యాయస్థానం తలుపు తట్టడం, ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు వేయడం జరిగినా తక్షణంగా సమస్యను పరిష్కరించలేక పోయారు. అందుకు కారణం లేకపోలేదు. ఉన్న డబ్బులు పందేరాలకు సరిపోతోంది. కొత్త పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించేందుకు తయారవుతున్నారు. కమిషన్ల లేనిదే బిల్లులు పాస్ కావడం లేదని లోకం కోడై కూస్తున్నా మేల్కోవడం లేదు. నిజానికి పెన్షన్లు ఆపడం, బకాయిలు చెల్లించకపోవడం అన్నది కెసిఆర్ హయాంలోనే పెద్ద ఎత్తున జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే అమలు చేయడంతో బకాయిలు కొండల్లా పేరుకు పోయాయి. బకాయిల చెల్లింపు అనేది ప్రభుత్వం బాధ్యత. నిధుల కొరత అని ఈ బాధ్యత నుంచి తప్పించుకోలేరు. తెలంగాణ ప్రభుత్వమే కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభంలోనే ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో చేరబోతున్నాయి. ఇందుకు ఉచిత పథకాలు తెల్ల ఏనుగుల్లా సవారీ చేస్తున్నాయని గుర్తించడం లేదు. ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి రాజకీయ పార్టీల ఉచిత పథకాల తీరే కారణం. ఇందులో ఎటువంటి మొహమాటం అక్కర్లేదు. వివిధ స్థాయిలలో నిర్లక్ష్యం ప్రవేశించడంతో జవాబుదారీ తనం లోపించింది. సమస్య ఏదైనా దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే. ఆయన కిందిస్థాయిలో ఏం జరుగుతందో తెలుసుకోవడం లేదు. ప్రభుత్వంపై పట్టు సాధించలేక పోతున్నారు. దీనికితోడు కాంగ్రెస్‌లో సొంత నిర్ణయాలు తీసుకునే వెసలుబాటు ఉండదు. మొత్తంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమస్యల ఊబిలో చిక్కుకుపోతోంది. ఆర్థిక కష్టాలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలవిగాని హామీల అమలుకు ప్రయత్నించి, అది సాధ్యం కాక ప్రభుత్వం చతికిలపడుతోంది. రైతుబంధు వంటి పథకాన్ని కూడా విడతల వారీగా అమలు చేయాల్సిన దుస్తితి కొనితెచ్చుకున్నారు. అప్పులు చేయడం, వడ్డీలకు చెల్లించడం నిత్యకృత్యంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకే ఎనిమిది వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యాలు పాటించకపోవడం, రాజకీయ పలుకుబడిని బట్టి చెల్లింపులు చేయడం వల్ల వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోంది. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకుండా, అభివృద్ధి పనులు చేయకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని హుంకరిస్తే..ప్రజలు ఆదరించాలని గుర్తించాలి.

# హర్మ్యూజ్ జలసంధింపై కొత్త నియమాలు

### పూర్తిగా మా ఆధీనంలోనే ఉండేలా చర్యలు -ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన

**టెహ్రాన్,మే 2( రిపబ్లిక్ న్యూస్) :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన చేసింది. చమురు సరఫరాలో కీలక మార్గమైన హోర్ముజ్ జలసంధిపై కొత్త సముద్ర నియమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేసే ఉద్దేశంతో ఐఆర్‌జీసీ కొత్త నిబంధనలను అమలు చేయనున్నట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మీదుగా విస్తరించి ఉన్న దాదాపు 2 వేల కిలోమీటర్ల ఇరాన్ తీర ప్రాంతంపై తమ పర్యవేక్షణ ఉంటుందని ఐఆర్‌జీసీ నావికా దళ కమాండర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ మార్గంలో రవాణాపై త్వరలోనే కొత్త నిబంధనలను అమలు చేస్తామని తెలిపారు. తమ చర్యలు ఇరాన్ ప్రజలకు గర్వకారణంగా ఉంటాయన్నారు. సముద్ర భద్రతను బలోపేతం చేయడం, విదేశీ జోక్యాన్ని తగ్గించడం, ప్రాంతీయ నియంత్రణను పెంచడం, వాణిజ్య మార్గాలను తమ ఆధీనంలో ఉంచడమే ఆ నిబంధనల లక్ష్యాలని తెలిపారు. హోర్ముజ్ జలాలు భద్రత,
అభివృద్ధికి మూలంగా మారాలని తాము కోరుకుంటున్నట్టు ఐఆర్‌జీసీ పేర్కొంది . కాగా, 'పర్షియన్ గల్ఫ్ కేవలం నీలి జలాల కేంద్రం మాత్రమే కాదు. అది మన గుర్తింపు. మన నాగరికతలో ఒక భాగం. ప్రపంచ దేశాల మధ్య అనుసంధాన కేంద్రం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలక మార్గం' అని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఓ ప్రకటన విడుదల చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్న విదేశీ బలగాలకు ఇది ఓ హెచ్చరికగా చూడాలి. పర్షియన్ గల్ఫ్, హర్మ్యూజ్




జలసంధి విషయంలో కొత్త అధ్యాయం మొదలుకానుందని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐఆర్‌జీసీ నౌకాదళ విభాగం కీలక ప్రకటన చేసింది. పర్షియన్ గల్ఫ్, హర్మ్యూజ్ జలసంధిలోని కీలక సముద్ర మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన సమీకరణాలు, నిబంధనలు సిద్ధమయ్యాయని.. సుప్రీం లీడర్ ఆదేశాలకు అనుగుణంగా వాటిని అమలుచేస్తామని వెల్లడించింది. ఇరాన్ ప్రజల శక్తిసామర్థ్యాలు, గొప్పతనానికి ప్రతీకగా, జీవనోపాధి, ప్రాంతీయ భద్రతకు ఆధారంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఐఆర్‌జీసీ నౌకాదళం ఓ ప్రకటన చేసినట్లు ఇరాన్ అధికారిక మీడియా 'ప్రెస్ టీవీ' తెలిపింది. మరోవైపు.. హర్మ్యూజ్‌లో అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 42 నౌకలను అడ్డుకున్నామని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.
ఇటీవల పర్షియన్ గల్ఫ్ దినోత్సవం సందర్భంగా హర్మ్యూజ్ జలసంధికి సంబంధించి ఇరాన్ సుప్రీం లీడర్ ఓ సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కీలక జలమార్గంపై ఇరాన్ అధికారం, నిర్వహణ అంశాలను అందులో ప్రస్తావించారు. జలసంధి నుంచి వచ్చే ఆదాయాన్ని ఇరాన్ రియాల్స్‌లో వసూలుచేయడం, ఇరాన్‌పై ఆంక్షలు విధించిన, దురాగతాలకు పాల్పడిన దేశాల నౌకలు పరిహారం చెల్లించేలా చూడటం, నౌకల రాకపోకలను మా సైనికులే నియంత్రించేలా చూడటం వంటివి ప్రణాళికలో ఉన్నాయి.

# ఇరాన్ ప్రతిపాదనలు నచ్చలేదు

### మరోమారు మెలిక పెట్టిన ట్రంప్

**వాషింగ్టన్,మే 2( రిపబ్లిక్ న్యూస్) :** పశ్చిమాసియాలో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ శాంతి చర్చల విషయంలో మాత్రం పూర్తి స్పష్టత రావడం లేదు. అమెరికా, ఇరాన్‌ల మధ్య ఒప్పందం విషయంలో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పాకిస్థాన్ ద్వారా ఇరాన్ పంపించిన ప్రతిపాదన తనకు నచ్చలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని హెచ్చరించారు. 'ఇరాన్ ప్రతిపాదన అంగీకరించదగిన స్థాయిలో లేదు. ఒప్పందం సాధ్యమవుతుందో లేదో చెప్పడం కష్టం' అని ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. దీంతో ఇరాన్–అమెరికా మధ్య చర్చలు ఇంకా అనిశ్చితిలోనే ఉన్నట్టు అర్థమవుతోంది. తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు ఎత్తివేయాలని, నౌకా దిగ్బంధనం తొలగించాలని ఇరాన్ అడుగుతోంది. అలాగే అణు కార్యక్రమం గురించి ఇప్పటికప్పుడు ఒక ఒప్పందానికి రాకూడదని భావిస్తోంది. అయితే అమెరికా మాత్రం తమ డిమాండ్లను నెరవేరిస్తేనే చర్చలపై ముందుకు వెళ్లాలని అనుకుంటోంది అణు కార్యక్రమం విషయంలో పూర్తి స్పష్టత కావాలని, అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని , అప్పటివరకు నౌకా దిగ్బంధన కొనసాగుతుందని అమెరికా స్పష్టం చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు అనిశ్చితిలో పడ్డాయి. 'ఒప్పందం కుదరకపోతే ఇతర మార్గాలను కూడా పరిశీలించాల్సి వస్తుంది' అని ట్రంప్ తాజాగా హెచ్చరించారు. సైనిక చర్యలకు దిగే అవకాశాలున్నాయని సంకేతాలు ఇచ్చారు.

# సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

### కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమే సుప్రీం

**న్యూఢిల్లీ, మే 2( రిపబ్లిక్ న్యూస్) :**
సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపులో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేసింది.



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై టీఎంసీ నేతలు నమ్మకం ఉంచాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే ఎలక్షన్ కమిషన్ నియమించడాన్ని సవాలు చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు కొట్టివేసింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును టీఎంసీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహ, జయమాల్య బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం తాజాగా విచారించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమకు వ్యతిరేకంగా వెళ్తారనే టీఎంసీ వాదన సరికాదని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులపై విశ్వాసం ఉంచాలని సూచించింది. పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే నియమిస్తూ ఈసీ జారీ చేసిన సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా లేదని పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అక్కడ టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారని వివరించింది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని కేవలం ఒకే వర్గం నుంచి ఎంచుకునే వెసులుబాటు ఎలక్షన్ కమిషన్‌కు ఉందని పేర్కొంది. టీఎంసీ పిటిషన్‌పై తదుపరి ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది. ఏప్రిల్ 13 నాటి ఆ సర్క్యులరే అమలవుతుందని స్పష్టం చేసింది.

# సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

### ఐపిఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్ ముఠాల ఆటకట్టు

**హైదరాబాద్, మే 2( రిపబ్లిక్ న్యూస్) :**
ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పెట్టుబడి స్కామ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏప్రిల్ నెలలోనే 184 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తొలగించగా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 801 ఫేక్ యాడ్స్‌ను గుర్తించారు. అమాయకులను టార్గెట్ చేసి వారిని బెట్టింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వైపు మళ్లించే ప్రొఫైల్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఐపీఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే ఈ ప్రొఫైల్స్



ద్వారా యువతను ఆకర్షించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిరంతర సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇప్పటివరకు 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, 1,903 పెయిడ్ ప్రమోషనల్ అడ్వటంల్గ÷జ్‌మెంట్లను గుర్తించి తొలగించారు. ఈ ప్రొ÷ల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటికే 6 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. అక్రమ డబ్బు మార్గాలపై దృష్టి సారించిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.
-----------

# లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన

### ప్రదర్శనను ప్రారంభించిన అమిత్ షా

**జమ్మూ, మే 2( రిపబ్లిక్ న్యూస్) :** క్రీస్తు పూర్వానికి చెందిన గౌతమ బుద్ధుని పవిత్ర భౌతిక అవశేషాలు... ప్రజల సందర్శనార్థం లద్దాఖ్‌లో కొలువుదీరాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రస్తుత సిద్ధార్థనగర్ ప్రాంతంలో నేపాల్ సరిహద్దుకు సమీపంలో 1898లో లభించిన తథాగత బుద్ధుని అవశేషాలను ఇటీవల లేహ్ ప్రాంతానికి తరలించారు. ఈ బుద్ధ అవశేషాలను విలియమ్ క్లాక్స్టన్ పెప్పె అనే బ్రిటిష్ జమీందారు ఒక పురాతన స్తూపంలో కనుగొన్నాడు. అవశేషాల్లో అస్థికలతోపాటు 1500 విలువైన రాళ్లు, బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయి. వీటిని గత సంవత్సరం భారత్‌కు అందజేశారు. తాజాగా లేహ్ ప్రాంతంలోని జీవేత్సల్‌లో 2569వ బుద్ధ పూర్ణిమ సంబరాల సందర్భంగా ఈ అవశేషాల ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం ప్రారంభించారు.

# భూగర్భ జలాల పెంపుతో సమగ్ర అభివృద్ధి లక్ష్యం

**హనుమంతునిగుండం చెరువులో పూడికతీత పనులకు శ్రీకారం**

**'జలధార - జలహారతి'తో జలమట్టం 3 మీటర్లు పెంపు లక్ష్యం**

**చెరువుల పునరుద్ధరణతో వ్యవసాయానికి కొత్త ఊపు**

**ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**







**నంద్యాల బ్యూరో, మే 02 (రిపబ్లిక్ న్యూస్):**
లిజిల్లాలో భూగర్భ జలాల పెంపు, వ్యవసాయ అభివృద్ధి మరియు ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండలంలోని హనుమంతునిగుండం చెరువులో పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ శివశంకర్ రెడ్డి, డ్వామా పిడి సూర్యనారాయణ, భూగర్భ జిల్లా అధికారి రఘురాం, ఆర్డీఓ నరేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 'జలధారజలహారతి' కార్యక్రమం ద్వారా భూగర్భ జల మట్టాన్ని కనీసం 3 మీటర్ల మేర పెంచే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తే భూమిలో నీటి నిల్వలు పెరిగి, వ్యవసాయం మరియు తాగునీటి సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని వివరించారు. శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి చెరువులు, కుంటలను పునరుద్ధరించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చని మంత్రి పేర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లి, రామ్మోహన్ చెరువు, తిమ్మనాయునిపేట చెరువుల్లో పూడిక మట్టి తొలగించి రైతులకు అందించడం వల్ల వందల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. నీటి సంరక్షణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషిని కొనియాడుతూ ఆయనను "భగీరథుడు"గా అభివర్ణించారు. ప్రస్తుతం నిధుల కొరత ఉన్నప్పటికీ పనులను ఆపకుండా ముందుకు తీసుకెళ్తున్నామని, కొంతమంది ప్రజాప్రతినిధులు స్వయంగా నిధులు సమకూర్చి మోటార్ల మరమ్మతులు చేయించిన విషయాన్ని గుర్తుచేశారు. పడమటిపల్లి ప్రాంతంలో ఎస్.ఆర్.బి.సి ద్వారా లిఫ్ట్ పనులు తక్కువ సమయంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నీటి కోసం 400600 అడుగుల లోతు వరకు బోర్లు వేయాల్సి వస్తోందని, భూగర్భ జల మట్టం పెరిగితే మోటార్లపై ఒత్తిడి తగ్గి విద్యుత్ వినియోగం గణనీయంగా తగ్గుతుందని మంత్రి చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వానికి భారీ స్థాయిలో ఆదా సాధ్యమవుతుందని వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఫీల్డ్ మరియు టెక్నికల్ సిబ్బంది కాలువల పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ నాణ్యత ప్రమాణాలను పాటించాలని మంత్రి ఆదేశించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ త్వరలో పెద్ద ఎత్తున శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాలువల పనులకు రైతులు తమ ట్రాక్టర్లను అందించాలని కోరారు. భూగర్భ జలాల పెంపు కూడా అందరి బాధ్యతేనని ఉద్ఘాటించిన మంత్రి, వ్యవసాయం మరియు ఉద్యానవన అభివృద్ధి కోసం గ్రామాల వారీగా పంటల అనుకూలతపై సర్వేలు నిర్వహించి రైతులకు మార్గనిర్దేశం చేయాలని హార్టికల్చర్ అధికారులను సూచించారు. ఇరిగేషన్ మరియు ఉపాధి హామీ శాఖలు కలిసి చెరువులు, కుంటలను అభివృద్ధి చేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. కృషి చేస్తే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం, తాగునీటి సమస్యలు తగ్గుతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో నీటి కొరత సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి వేగంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 40 గ్రామాలు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటుండగా, భూగర్భ జలాలు తీవ్రంగా తగ్గిన గ్రామాల సంఖ్య 165కి చేరిందన్నారు. ఈ గ్రామాల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. జిల్లాలో 27 కాస్కేడ్ వ్యవస్థల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, ఏప్రిల్ 6న ప్రారంభమైన పనులను వర్షాకాలానికి ముందే 100 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికులు ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే పనులు నిర్వహించేలా సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. బనగానపల్లె కాస్కేడ్ నంబర్23కు ప్రాధాన్యత ఇచ్చినట్లు, ఇది సుమారు 13 చెరువులను అనుసంధానించి పశ్చిమ ప్రాంతానికి నీటి సరఫరా అందించే విధంగా అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఐదు మండలాల్లో సుమారు 70 చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పర్కోలేషన్ ట్యాంకులు, చెక్ డ్యామ్‌లు, చెక్ వెల్స్, స్లూయిస్‌లు వంటి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. కొండ ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్ ఫిల్ డ్యామ్‌లు, లూజ్ బౌల్డర్ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసే ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. కాస్కేడ్ వ్యవస్థల్లో నీటి ప్రవాహం నిరంతరం కొనసాగేందుకు ఫీడర్ ఛానళ్లలో పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రస్తుతం హనుమంతునిగుండం కాస్కేడ్‌ను నమూనాగా అభివృద్ధి చేసి, చేపట్టిన పనులను ముఖ్యమంత్రికి ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో భూగర్భ జల మట్టం సగటుగా 7.5 మీటర్ల లోతులో ఉండగా, కొలిమిగుండ్ల ప్రాంతంలో ఇది 16.5 మీటర్లకు పడిపోయిందని, అయితే గత ఏడాదితో పోలిస్తే కొంత మెరుగుదల నమోదైనట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో పోస్ట్ మాన్సూన్ సమయంలో 3 మీటర్ల లోపు, వేసవిలో 8 మీటర్ల లోపు భూగర్భ జల మట్టాన్ని నిలుపుదల చేయడం లక్ష్యమని తెలిపారు. కాస్కేడ్ పరిధిలోని పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన యంత్రాలను వినియోగిస్తున్నామని చెప్పారు. వ్యవసాయాభివృద్ధికి అనుకూల పరిస్థితులను ఉపయోగించుకుని పంట మార్పిడి, హార్టికల్చర్ అభివృద్ధి ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల స్థిరత్వం కోసం వాటర్ యూజర్ అసోసియేషన్ల ద్వారా నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. "నీరే నిజమైన సంపద. భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం" అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## బనగానపల్లెలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**పేదలకు నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యం: మంత్రి**

**క్యాంటీన్‌లో స్వయంగా ఆహారం వడ్డించిన మంత్రి, కలెక్టర్**

**ప్రజలతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించిన మంత్రి, కలెక్టర్**








**నంద్యాల బ్యూరో, మే 02 (రిపబ్లిక్ న్యూస్):**
పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లె పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారితో కలిసి మంత్రి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ క్యాంటీన్ ప్రారంభించామన్నారు. సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు ఉపశమనం కలిగించే విధంగా అన్న క్యాంటీన్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడికి అందుబాటులో ఉండేలా శుభ్రత, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం మంత్రి మరియు జిల్లా కలెక్టర్ స్వయంగా పేద ప్రజలకు ఆహార పదార్థాలను వడ్డించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేసి, అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు క్యాంటీన్ సదుపాయంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధి, జల వనరుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

**తిమ్మనాయునిపేట చెరువు సామర్థ్య పెంపుపై అధికారులకు ఆదేశాలు**

**జుర్రేరు వాగు ఆక్రమణలపై మంత్రి, కలెక్టర్ పరిశీలన**





**నంద్యాల బ్యూరో, మే 02 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో జల వనరుల సంరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బనగానపల్లె ప్రాంతంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రాంతీయ అభివృద్ధికి నీటి వనరుల పరిరక్షణ కీలకమని, అందుకు అనుగుణంగా చెరువులు, వాగుల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తిమ్మనాయునిపేట చెరువును కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన మంత్రి, చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే అవకాశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం గతంలో ఆక్రమణలకు గురైన జుర్రేరు వాగు పరిసరాలను మంత్రి, కలెక్టర్ సంయుక్తంగా పరిశీలించారు. వాగు సహజ ప్రవాహానికి ఆటంకం కలిగించే ఆక్రమణలను తొలగించి, వర్షాకాలంలో నీటి ప్రవాహం సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జల వనరుల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, ప్రజల అవసరాలను తీర్చడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు.

## ఫెయిల్ అయిన 10వ తరగతి విద్యార్థులకు 20 రోజుల ప్రత్యేక రెమిడియల్ తరగతులు

**20 మందికి పైగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కోచింగ్ కేంద్రాల ఏర్పాటు**


**విద్యా ప్రమాణాల పెంపుకు సమగ్ర చర్యలు చేపట్టాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, మే 02 (రిపబ్లిక్ న్యూస్):**
10వ తరగతి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల కోసం రాబోయే 20 రోజుల పాటు ప్రత్యేక రెమిడియల్ తరగతులు నిర్వహించి, వారందరూ ఉత్తీర్ణులయ్యేలా సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా, ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ఆధ్వర్యంలో "బడి పిలుస్తోంది" కార్యక్రమం, రెమిడియల్ తరగతుల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతిలో ఫెయిల్ అయిన 3,743 మంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారి విద్యా లోపాలను గుర్తించి ఉత్తమ విద్యాబోధన అందించాలని డీఈఓ జనార్దన్ రెడ్డిని ఆదేశించారు. కనీసం 20 మంది విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత ఉత్తీర్ణత శాతం 84.73గా ఉండగా, ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 78.24గా నమోదైందని తెలిపారు. ఈ శాతాన్ని వందశాతానికి పెంచే దిశగా కృషి చేయాలని, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అడ్మిషన్ల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, 5 సంవత్సరాలు పూర్తైన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా మొదటి తరగతిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు బయటకు వెళ్లకుండా ట్రాన్సిషన్ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా, 60 మందికి పైగా విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలను 'మోడల్ ప్రైమరీ పాఠశాలలు'గా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు మరియు రెమిడియల్ తరగతుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజల సేవలో శిల్పా కుటుంబం ఎవరికీ తలవంచదు

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి..**




**నంద్యాల మే 2( రిపబ్లిక్ న్యూస్) :**
రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే శిల్పా కుటుంబం లక్ష్యమని, ఆ క్రమంలో తాము ఎప్పుడూ తప్పు చేయమని, ఎవరికీ తలవంచబోమని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నంద్యాల పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శిల్పా మహిళా బ్యాంక్ ద్వారా 132 మంది మహిళలకు సుమారు 20 లక్షల 19 వేల రూపాయల విలువైన రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే తమ ఆకాంక్ష అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ...శిల్పా కుటుంబం చేస్తున్న సేవలపై టిడిపి నేతలు చేసిన విమర్శలపై ధ్వజమెత్తారు.. గత రెండు దశాబ్దాలుగా పేదలు, రైతుల కోసం శిల్పా కుటుంబం పని చేస్తోందని గుర్తు చేశారు. శిల్పా సహకార్ స్టోర్స్‌లో 10% డిస్కౌంట్‌తో సరుకులు అందిస్తుంటే, ఏబిఎన్ చానల్ లో తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కోట్లాది రూపాయల విలువైన 2 ఎకరాల స్థలాన్ని టీడీపీ కార్యాలయానికి నెలకు కేవలం వెయ్యి రూపాయల చొప్పున 33 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడాన్ని ఆయన తప్పు పట్టారు. సేవ చేయలేకపోతే విమర్శించవద్దని...: "సేవ చేయడం చేతకాకపోయినా పర్వాలేదు కానీ, చేస్తున్న వారిపై బురద చల్లడం సరికాదన్నారు. మీకు శక్తి ఉంటే మేం చేసే సేవా కార్యక్రమాలను మీకే అప్పగిస్తాం, నిరభ్యంతరంగా కొనసాగించండి" అని సవాల్ విసిరారు. నైపుణ్యాభివృద్ధికి మద్దతు పలుకుతూ.. రుణాలు పొందిన మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైతే మరిన్ని స్కిల్ ట్రైనింగ్ కోర్సులు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, బ్యాంకు సిబ్బంది మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com